## ఆర్టీసీ బస్సులో సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులతో కలిసి ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, జనవరి 05:

సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ నుంచి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వరకు మంత్రులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణం చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించిన 'ఫులే' సినిమాను మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి సీఎం వీక్షించారు.

## "పోలవరం-నల్లమల"ను అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, జనవరి 05:

పోలవరం-నల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్టు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

"మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. రిట్ పిటిషన్‌లో కాదు, సూట్ పిటిషన్‌లో రావాలని మాకు సుప్రీంకోర్టు సూచించింది. వచ్చే విచారణకు నేను స్వయంగా హాజరవుతా. ఈ కేసులో స్టే ఇవ్వాలని కోర్టును కోరుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగింది. గతంలో ఆగి ఉండే భారాస ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు? అతి తెలివితో భారాస తెలంగాణకు భారీ నష్టం చేసింది. పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం తెచ్చారు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# బల్దియాలో 'డెప్యూటేషన్' దందా







హైదరాబాద్, భారత శక్తి, ఒక రైతు తన పొలాన్ని కాపాడుకోవడానికి పక్కింటి వాడు పంపిన కాపలాదారుని నమ్మి తాళాలు ఇచ్చాడట. ఆ కాపలాదారుడు పంటను కాపాడటం మానేసి, లోపల ఉన్న ధాన్యాన్ని తన ఇంటికి తరలించుకుంటూ, రైతునే లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నాడట. సరిగ్గా నేడు జీహెచ్ఎంసీ పరిస్థితి అలాగే ఉంది. అరువు తెచ్చుకున్న అధికారులు యజమానులై కూర్చుంటే, సంస్థను నమ్ముకున్న మాతృ కేడర్ ఉద్యోగులు అనాథలయ్యారు. "ఇల్లు గెలిచి రచ్చ గెలవాలి" అంటారు.. కానీ సొంత ఇంటిని చక్కదిద్దుకోలేని బల్దియా, నగరాన్ని ఎలా కాపాడుతుందిగ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( కోట్లాది రూపాయల బడ్జెట్, నగరాభివృద్ధికి గుండెకాయ వంటి సంస్థ. కానీ నేడు ఈ స్వయంప్రతిపత్తి గల సంస్థ 'పరాయి' అధికారుల గుప్పిట్లో చిక్కుకుని విలవిలలాడుతోంది. ఇతర శాఖల నుండి వచ్చి చేరిన డెప్యూటేషన్ అధికారులు ఏళ్ల తరబడి తిష్టవేసి, నిబంధనలను తుంగలో తొక్కుతూ సంస్థను ఒక లాభసాటి వ్యాపార కేంద్రంగా మార్చేశారు. అటు క్షేత్రస్థాయి ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతింటూ, ఇటు పాలన అస్తవ్యస్తంగా మారుతున్నా ప్రభుత్వం మిన్నకుండిపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

1. మూడేళ్ల గడువు.. దశాబ్దాల కొలువు!ప్రభుత్వ నిబంధనల ప్రకారం డెప్యూటేషన్ గడువు గరిష్టంగా 2 నుండి 3 ఏళ్లు. కానీ ఉఊఓఅలో మాత్రం ఇది వర్తించదు. ఇక్కడ నీటి పారుదల, R&B, డి.టి.సి.పి, ఎం.ఏ యు.డి , విద్యా మరియు వ్యవసాయ శాఖల నుండి వచ్చిన వారు సైతం తమ మాతృశాఖలను మరిచిపోయారు. సిండికేట్ పాలన: ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో 5 నుండి 10 ఏళ్లుగా తిష్టవేసిన అధికారులు ఒక అలిఖిత 'సిండికేట్'గా ఏర్పడ్డారు. వీరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై టెండర్ల కేటాయింపులో కోట్లాది రూపాయల కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జవాబుదారీతనం శూన్యం: ఏదైనా అవినీతి విచారణ ఎదురైతే, వెంటనే తమ మాతృశాఖలకు చెక్కేసే వెసులుబాటు ఉండటం వీరికి రక్షణ కవచంగా మారింది

.2. ప్రసాదరావు కమిటీ - జీవో 9 2: ఆశయం గొప్ప.. అమలు అస్తవ్యస్తంరిటైర్డ్ ఐఏఎస్ ప్రసాదరావు కమిటీ సిఫార్సుల మేరకు నగరాభివృద్ధి కోసం సర్కిళ్లను పెంచి, కొత్త పోస్టులను సృష్టించారు. జీవో 92 (2013) ద్వారా 2,607 కొత్త పోస్టులు మంజూరయ్యాయి. వాస్తవం: ఈ పోస్టులు సృష్టించబడింది మున్సిపల్ కేడర్‌ను బలోపేతం చేయడానికి. కానీ వాస్తవంలో, ఈ కీలకమైన పోస్టులన్నీ డెప్యూటేషన్ అధికారుల పరమయ్యాయి. అప్పటికే పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ అటకెక్కింది.

3. జీవో 156 శాపం: సీనియారిటీ రణరంగంతెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ సర్వీస్ రూల్స్ నిర్దేశించే జీవో 156 నేడు ఉద్యోగుల పాలిట శాపంగా మారింది. విలీన వివాదం: చుట్టుపక్కల మున్సిపాలిటీల నుండి వచ్చిన ఉద్యోగులు, ఉఊఓఅ మాతృ సంస్థ ఉద్యోగుల మధ్య సీనియారిటీ విషయంలో ఈ జీవో స్పష్టత ఇవ్వలేకపోయింది.

ప్రమోషన్ల బ్రేక్: ఒకే కేడర్‌లో ఉన్నా, నిబంధనల గందరగోళం వల్ల అర్హులైన సీనియర్లకు పదోన్నతులు దక్కడం లేదు. ఇది కాస్తా కోర్టు కేసులకు దారితీయడంతో వ్యవస్థ స్తంభించిపోయింది

.4. సొంత ఇంటిపై 'పరాయి' పెత్తనం: ఉఊఓఅ బడ్జెట్ నుండి జీతాలు పొందుతూ, సొంత సంస్థ ఉద్యోగులను అణచివేసే ధోరణి ఇక్కడ కనిపిస్తోంది. నైపుణ్యం లేని పెత్తనం: మున్సిపల్ పరిపాలనపై కనీస అవగాహన లేని ఇతర శాఖల అధికారులు గ్రౌండ్ లెవెల్ స్టాఫ్‌పై అనవసర ఒత్తిడి తెస్తున్నారు. వివక్ష: మాతృ సంస్థ ఉద్యోగులను కేవలం 'సహాయకులు'గా చూస్తూ, డెప్యూటేషన్ అధికారులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారు.వ్యవస్థ ప్రక్షాళనకు మార్గాలు: । సమస్య । తక్షణ చర్య ॥---।---॥ డెప్యూటేషన్ గడువు ।

3 ఏళ్లు దాటిన ప్రతి అధికారిని తక్షణమే మాతృశాఖకు వెనక్కి పంపాలి. ॥ సీనియారిటీ వివాదం । జీవో 156లోని లోపాలను సవరించి, సీనియారిటీ జాబితాను పారదర్శకంగా రూపొందించాలి. ॥ అవినీతి నిరోధం । గత 5 ఏళ్లుగా కీలక పోస్టుల్లో ఉన్న డెప్యూటేషన్ అధికారుల ఆస్తులపై విజిలెన్స్ విచారణ జరపాలి.

॥ నియామకాలు । ప్రసాదరావు కమిటీ సిఫార్సుల మేరకు ఖాళీగా ఉన్న 2,607 పోస్టులను రెగ్యులర్ నియామకాల ద్వారా భర్తీ చేయాలి. ।పరిష్కారం:ఉఊఓఅ అంటే కేవలం ఒక కార్యాలయం కాదు, కోటి మంది నగరవాసుల ఆశలు, ఆస్తుల బాధ్యత. ఇతర శాఖల అధికారుల స్వార్థ ప్రయోజనాల కోసం ఈ వ్యవస్థను బలి చేయడం తగదు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, బల్దియాకు 'మున్సిపల్ కేడర్' ఆత్మగౌరవాన్ని తిరిగి కల్పించాలి. అప్పుడే హైదరాబాద్ నిజమైన 'గ్లోబల్ సిటీ'గా అవతరిస్తుంది.

## విపత్తుల వేళ 'యువ ఆపద మిత్ర'లే ఆశాకిరణాలు: హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య?







హైదరాబాద్: జనవరి 5 భారత శక్తి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను ఆదుకోవడంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఆఖీఈ) తో సమానంగా యువ ఆపద మిత్రులు బాధ్యత వహించాలని హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య



పిలుపునిచ్చారు. ఫతుల్లాగూడలో నిర్వహించిన 'యువ ఆపద మిత్ర' పథకం రెండో బ్యాచ్ శిక్షణను సోమవారం ఆయన ప్రారంభించారు.?సేవలో తేడా లేదు.. వేషధారణలోనే మార్పు ?ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ, వృత్తిపరమైన రెస్క్యూ టీమ్స్ (ఆఖీఈ) యూనిఫాంలో ఉండి విధులు నిర్వహిస్తే, యువ ఆపద మిత్రులు సాధారణ దుస్తుల్లోనే ఉండి అదే స్థాయి సేవలను అందిస్తారని పేర్కొన్నారు. "సేవ సేమ్ టూ సేమ్.. డ్యూటీ డ్రెస్ ఉండదంతే" అంటూ వాలంటీర్లలో ఉత్సాహాన్ని నింపారు. కేవలం తన గురించి, తన కుటుంబం గురించి మాత్రమే కాకుండా, సమాజం గురించి ఆలోచించినప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.?శిక్షణలో ముఖ్యాంశాలు:?ప్రాణరక్షణే ప్రథమ కర్తవ్యం: విపత్తుల సమయంలో తమను తాము కాపాడుకుంటూనే, ఇతరులను ఎలా రక్షించాలో ఈ శిక్షణ నేర్పుతుంది.?పరిసరాల అవగాహన: ప్రమాద సమయంలో చుట్టుపక్కల పరిస్థితులను గమనించడం ద్వారానే ప్రాణనష్టాన్ని నివారించవచ్చని ఆయన వివరించారు.?నైపుణ్యాల బదిలీ: వారం రోజుల పాటు నేర్చుకునే ఈ నైపుణ్యాలను కేవలం తమకే పరిమితం చేయకుండా ఇతరులకు కూడా నేర్పించాలని సూచించారు.?విస్తృత స్పందన - హైడ్రాపై ప్రశంసలు?వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి సుమారు 103 మంది విద్యార్థులు ఈ శిక్షణకు హాజరయ్యారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను పాపయ్య నివృత్తి చేశారు. ఈ సందర్భంగా చెరువుల పునరుద్ధరణ, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పార్కుల పరిరక్షణలో హైడ్రా చేపడుతున్న చర్యలను విద్యార్థులు కొనియాడారు.?ఈ కార్యక్రమంలో ఔఆఖీఈ ఇన్‌స్పెక్టర్ గౌరవ్, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ గంట రాజేష్, హైడ్రా ప్రతినిధులు జయప్రకాశ్, యజ్ఞ నారాయణ, గౌతమ్, మోహనరావు, షంషుద్దీన్ తదితరులు పాల్గొని వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు.?హైడ్రా కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, విపత్తుల నిర్వహణలో సామాన్య యువతను భాగస్వాములను చేయడం ఒక సానుకూల పరిణామం. 'యువ ఆపద మిత్ర' వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తక్షణ సహాయం అందించే ఒక స్వచ్ఛంద వ్యవస్థ బలోపేతమవుతుంది.

## వీరాంజనేయ కాలనీలో వైభవంగా ముగ్గుల పోటీలు.. విజేతలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

బి.యన్.రెడ్డి నగర్, జనవరి 05 (భారత శక్తి):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని



బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీ రోడ్లన్నీ రంగురంగుల ముగ్గులతో, మహిళల సృజనాత్మకతతో కళకళలాడాయి.?ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని కొనియాడారు. కాలనీల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మహిళల్లో ఉన్న ప్రతిభ వెలికితీయడంతో పాటు, అందరూ కలిసి పండుగ జరుపుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో విలువైన బహుమతులను అందజేసి వారిని అభినందించారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, జాయింట్ సెక్రటరీ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా, ట్రెజరర్ శివ శంకరయ్య, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రమేష్, అనిల్ కుమార్, సాయి శ్రీ వాత్సవ్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.?విజేతలు వీరే:ముగ్గుల పోటీలకు జడ్జిలుగా శకుంతల, ప్రవీణ, విజయలక్ష్మి వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన వెంకట రాధా, మహేశ్వరి, పూజలకు కార్పొరేటర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని నింపారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy